HICON SERIES

CLASS 2 TELUGU

తెలుగు వెలుగు CLASS 2

LESSONS 7






CLICK HERE TO ACTIVATE

LESSON

PART 1

# 7 ఒత్తు పదాలు

| | | | |
|---|---|---|---|
| త - ్త | | ధ - ్ధ | |
| థ - ్థ | | న - ్న | |
| ద - ్ద | | | |

అత్త ఉత్తరం చదివింది
అత్తరు సీసా తీసింది
కొత్త చీరకు పూసింది
పూల గుత్తులు కోసింది
ఒత్తుగ తలలో తురిమింది
చెవులకు దుద్దులు పెట్టింది



కన్నుల కాటుక దిద్దింది
అద్దం ముందు కూర్చుంది
ముద్దుగ ముస్తాబయ్యింది
పైట పిన్నును సర్దింది
కొత్త కారును ఎక్కింది
ఏలూరుకు తా చేరింది.

## అభ్యాసం

**1.** ఈ క్రింది బొమ్మలను గుర్తించి, ఖాళీలలో ఒత్తు అక్షరాలను రాయండి.


గి ____


గ ____


గి ____


క ____


క ____ లు


అ ____ ం


క ____ ర


గా ____ భం

**2.** ఈ క్రింది పదాలను చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| అత్త | భర్త | ఎద్దు | శుద్ధి | నాన్న |
| చెత్త | వక్త | మిద్దె | సిద్ధి | వెన్నెల |
| మత్తు | కర్త | ముద్ద | బుద్ధి | చిన్నారి |
| సుత్తి | స్థితి | కద్దు | దగ్ధము | రాట్నము |
| విత్తనం | వర్ధనం | ఒద్దిక | దుగ్ధము | లగ్నము |
| కత్తిపీట | సార్థకం | మద్దెల | | అగ్ని |
| | ప్రస్థానము | సద్దిమూట | | జొన్నచేను |
| | ఉత్థానము | హద్దుపద్దు | | అన్నంగిన్నె |
| | సంస్థానము | | | చిహ్నము |

**3.** పదాలను తయారుచేయండి.

న
అ
చె
గి
కొ

త్త

__________
__________
__________
__________
__________

ము
పొ
ప
వ
ర

ద్దు

__________
__________
__________
__________
__________

క
మ
జు
త
ప

న్ను

______________
______________
______________
______________
______________

**4.** గీతగీసిన అక్షరానికి సరైన ఒత్తును చేర్చి రాయండి.

పె త నం ______________ పు త డి ______________

ఖ ద రు ______________ వె న పూ స ______________

పు న మి ______________ చ ది మూ ట ______________

**5.** క్రింది పట్టికను నింపండి.

| ఒకటైతే ఇలా... (ఏకవచనం) | ఎక్కువయితే... (బహువచనం) |
|---|---|
| కత్తి | కత్తులు |
| గద్ద | |
| ఎద్దు | |
| రత్నము | |
| పుస్తకము | |
| బెత్తము | |
| గిన్నె | |

**6.** ఈ క్రింది వాక్యాలను రాయండి.

పెద్దల మాట చద్ది మూట

మన్ను తిన్న గోపన్న

**7.** ద్విత్వాక్షర పదాలను, సంయుక్తాక్షర పదాలను వేరుచేసి పట్టిక నింపండి.

పుత్తడి, రాట్నము, మద్దెల, వాగ్దానం
రక్తం, దున్నపోతు, సన్నాయి, దగ్ధము,
పొత్తం, కర్త, వహ్ని, ముద్ద

| ద్విత్వాక్షర పదాలు (అదే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు) | సంయుక్తాక్షర పదాలు (వేరే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు) |
|---|---|
| ఉదా : పుత్తడి | ఉదా : రాట్నము |

H2TR